RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -70 పేజీలు - 05 వెల - 04/- బుధవారం18 మార్చి 2026

# కాబూల్ ఆసుపత్రిపై పాక్ దాడి..

ఘటనలో 400 మందికి పైగా మృతి..

250 మందికి గాయాలు

ఇది సైనిక చర్య కాదు.. మారణహోమం అని ఖండించిన భారత్

రంజాన్ మాసంలో దాడి చేయడం పాక్ కిరాతక చర్య అని విమర్శ


పాక్‌ను జవాబుదారీ చేయాలని అంతర్జాతీయ సమాజానికి భారత్ పిలుపు



**కాబూల్:మార్చి 17 ఆంధ్ర ప్రగతి :** ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఒక ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడిలో 400 మందికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మిగతా 2లో.

# ఆందోళనవద్దు

## 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ : సీఎం చంద్రబాబు



గ్యాస్ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష

పైప్డ్ గ్యాస్ నెట్వర్క్‌ను విస్తృతం చేయాలని అధికారులకు ఆదేశం

సిలిండర్ల డెలివరీ సమయాన్ని 1.5 రోజులకు తగ్గించాలని సూచన

త్వరలో 'ఏపీ వన్' యాప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు ప్రణాళిక

**అమరావతి, మార్చి 17 ఆంధ్ర ప్రగతి :** రాష్ట్రంలో ప్రస్తుతం 15 రోజులకు సరిపడా ఎల్‌పిజి నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఎల్‌పిజి నిల్వలు, సరఫరా, సిలెండర్ల పంపిణీ, తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయంలోని ఆర్‌టిజిఎస్ కేంద్రం నుంచి ఆయన అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే వున్న నిల్వకు తోడు అదనంగా మరో 24 వేల టన్నుల ఎల్‌పిజి విశాఖలో అందుబాటులోకి వచ్చిందన్నారు. మిగతా 2లో.




# దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే


పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే

పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం

ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, మార్చి 17 ఆంధ్ర ప్రగతి :** ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు మిగతా 2లో.





# సిట్‌కు డ్రగ్స్ కేసు

మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు.. సిట్ ఏర్పాటు

రెండు రోజుల క్రితం రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌పై ఈగల్ పోలీసుల దాడి

11 మందిని పరీక్షించగా ఆరుగురికి పాజిటివ్

పైలట్ రోహిత్ రెడ్డి, మరో ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు

ఎనిమిది మందికి స్టేషన్ బెయిల్

ఈ కేసు దర్యాప్తు కోసం సీపీ సుధీర్ బాబు పర్యవేక్షణలో సిట్ ఏర్పాటు

2లో.

# మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులతో ఆరా

పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి నారా లోకేశ్...

ఇటీవల మధ్యాహ్న భోజనం నాణ్యత బాగోలేదన్న ఆరోపణలు

మైలవరం పాఠశాలలో మంత్రి లోకేశ్ ఆకస్మిక తనిఖీ

విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యత పరిశీలన

ఇప్పటికే హెడ్ మాస్టర్‌పై సస్పెన్షన్ వేటు వేసిన మంత్రి

2లో.



# దివ్యాంగులకు ఉగాది కానుక..

## ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం..

నేడు 'దివ్యాంగ శక్తి' పథకం ప్రారంభం

సహాయకులకు 50 శాతం రాయితీ

రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల మందికిపైగా దివ్యాంగులకు లబ్ధి

దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించనున్న చంద్రబాబు, పవన్



2లో.

# మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం

ఇమాములు, మౌజన్ లకు 24 గంటల వ్యవధిలో అకౌంట్లకు గౌరవ వేతనం జమ

చంద్రబాబు మైనారిటీ ల పక్షపాతి -హామీలను నెరవేర్చడమే లక్ష్యం

రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

6నెలల వేతనం రూ. 45 కోట్లు చెల్లింపుపై సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి ఫరూక్

**అమరావతి, మార్చి 17 ఆంధ్ర ప్రగతి :** రాష్ట్రంలోని మైనారిటీల అభివృద్ధికి,సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యాచరణ బద్దంగా కృషి చేస్తున్నదని రాష్ట్ర మిగతా 2లో.



# రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ దందా

పుట్టా మహేశ్ డ్రగ్స్ వ్యవహారం.. చంద్రబాబుపై జగన్ ఫైర్

పార్లమెంట్ చరిత్రలో డ్రగ్స్ తీసుకుంటూ దొరికిన తొలి ఎంపీ పుట్టా మహేశ్ అన్న జగన్

రాష్ట్రంలో డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోందని ఆరోపణ

కూటమి ప్రభుత్వానికి మిగిలింది రెండేళ్లేనని వ్యాఖ్య

మధ్యలో తాను పాదయాత్ర చేపడతానన్న జగన్



**అమరావతి, మార్చి 17 ఆంధ్ర ప్రగతి :** కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్ చరిత్రలోనే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ మొదటి ఎంపీ టీడీపీకి చెందిన పుట్టా మహేశ్ అని విమర్శించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ముఖ్యమంత్రి మిగతా 2లో.

# డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం

కేసీఆర్, కేటీఆర్ వస్తారా?: మహేశ్ కుమార్ గౌడ్ సవాల్

తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతున్న డ్రగ్స్ వ్యవహారం

డ్రగ్స్ విచ్చలవిడిగా దొరకడానికి బీఆర్ఎస్ పాలనే కారణమన్న మహేశ్ గౌడ్

ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని వ్యాఖ్య

ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్న

2లో.



# జగన్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి



2లో.

ఈవీఎంలు మార్చేశారని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా..సీఈసీ జ్ఞానేశ్వర్‌పై అభిశంసన తీర్మానానికి మద్దతివ్వండి జగన్‌కు షర్మిల సవాల్

విజయనగరంలో ఏపీసీసీ అధ్యక్షురాలి వ్యాఖ్యలు

మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలని జగన్‌పై విమర్శలు

# రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

## ఏపీఈడీబీ కార్యాలయ ప్రారంభోత్సవంలో లోకేశ్



**మంగళగిరి, మార్చి 17 ఆంధ్ర ప్రగతి ::** రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మన ఏకైక లక్ష్యం కావాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆమేరకు పరిశ్రమల స్థాపన ద్వారా ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. మంగళగిరి సమీపంలోని చినకాకానిలో మయూరి టెక్ పార్క్ భవనంలో ఏర్పాటుచేసిన ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే పెద్దఎత్తున పెట్టుబడులు సాధించిందని లోకేశ్ అన్నారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని చెప్పారు మిగతా 2లో.

# రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ దందా

**మొదటిపేజీ తరువాయి**

చంద్రబాబు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే రాష్ట్రంలో డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోందని మండిపడ్డారు. బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు పట్టుబడినప్పుడు కూడా ప్రభుత్వం మౌనంగా ఉండిపోయిందని జగన్ దుయ్యబట్టారు. కేవలం డ్రగ్స్ మాత్రమే కాకుండా, మహిళలపై జరుగుతున్న దాడుల విషయంలోనూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. కోనేటి ఆదిమూలం వంటి వారు మహిళలపై లైంగిక దాడులకు పాల్పడినా, కూన రవికుమార్ వంటి వారు వేధింపులకు దిగినా చర్యలు లేవని, కేవలం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఫైర్ అయ్యారు. చంద్రబాబు మైండ్‌సెట్ వల్లే రాష్ట్రంలో ఇన్ని అరాచకాలు జరుగుతున్నాయని జగన్ దుయ్యబట్టారు. తప్పు చేసిన వాళ్లపై చంద్రబాబు చర్యలు తీసుకోలేదని... అందుకే దురాగతాలు పెరుగుతున్నాయని విమర్శించారు. "అమ్మాయిలకు ముద్దైనా పెట్టాలి, కడుపైనా చేయాలి" అని బాలకృష్ణ వ్యాఖ్యలు చేశారని, గతంలో చంద్రబాబు కూడా కొన్ని వ్యాఖ్యలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయ్యాయని, ఇక మిగిలింది కేవలం రెండేళ్లేనని, చివరి ఏడాది ఎన్నికలు జరుగుతాయని జగన్ అన్నారు. ఈ మధ్యలో తాను పాదయాత్ర కూడా చేపడతానని తెలిపారు. 'జగన్ 2.ా' లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని, వారి ద్వారానే ప్రజలకు మరింత చేరువవుతామని స్పష్టం చేశారు.

# మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి**

న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ముందుకెళుతున్నదని మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రంజాన్ పర్వదినానికి రెండు రోజులు ముందే రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్ లకు ఒకేసారి 6 నెలల గౌరవ వేతనం చెల్లించేందుకు ప్రభుత్వం రూ. 45 కోట్లు విడుదల చేయడమే కాకుండా, కేవలం 24 గంటల లోపలే ఆ మొత్తాన్ని వారి అకౌంట్లకు జమ చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. విజయవాడ ఏ- కన్వెన్షన్ సెంటర్ లో 16వ తేది సాయంత్రం జరిగిన రాష్ట్రస్థాయి ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఇమాములు,మౌజన్ల గౌరవ వేతనం నిమిత్తం రూ.45 కోట్లు విడుదల చేస్తున్నట్లు వెల్లడించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన కొన్ని గంటల్లోనే నిధుల విడుదల చేస్తూ అదే రోజు రాత్రే మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్ జీవో జారీ చేశారని మంత్రి వెల్లడించారు. ఒకేసారి గత ఆరు నెలల బకాయిలను రంజాన్ సందర్భంగా ఒకేసారి కూటమి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10,000 మంది ఇమామ్‌లు, మౌజన్‌ల ఖాతాల్లోకి నేరుగా నగదు జమ ప్రక్రియ ను 24 గంటల పూర్తి చేయడం కూడా జరిగిందని కూడా మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా 5,000 మంది ఇమామ్‌లకు ఆరు నెలల వేతనం కింద రూ.30 కోట్ల చెల్లింపులు,5,000 మంది మౌజన్లకు ఆరు నెలల వేతనం కింద రూ.15 కోట్లు మొత్తాన్ని వారి అకౌంట్లకు జమ చేయడం జరిగిందన్నారు. మైనారిటీల పక్షపాతిగా సీఎం చంద్రబాబు వారి సంక్షేమం, అభివృద్ధి కోసం 24 గంటలు కృషి చేస్తున్నారని అన్నారు. రంజాన్ పర్వదినానికి రెండు రోజుల ముందే ఇమాములు, మౌజన్ లకు రూ. 45 కోట్లు మొత్తాన్ని గౌరవ వేతనం చెల్లింపు పట్ల రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల తరపున సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, మైనారిటీల పక్షపాత ప్రభుత్వంగా వారి సంక్షేమానికి ప్రభుత్వం ఆహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

## జగన్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

**అమరావతి,మార్చి 17 ఆంధ్ర ప్రగతి :**

ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యలపై జగన్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్వర్‌పై 'ఇండియా' కూటమి ప్రతిపాదించిన అభిశంసన తీర్మానానికి మద్దతు ఇవ్వాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఆమె, ఈ మేరకు వైసీపీ అధినేత జగన్ ను డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఈవీఎంలు మార్చేశారంటూ వైసీపీ నేతలు ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దానిపై నిజాయతీ ఉంటే తమ ఎంపీలతో అభిశంసన తీర్మానంపై సంతకాలు చేయించాలని షర్మిల అన్నారు. "రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇండియా కూటమి పెట్టే తీర్మానానికి మద్దతు ప్రకటించాలి. మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలి" అని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ప్రధాని మోదీ ఎన్నికల సంఘాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నారని, రాజ్యాంగ విరుద్ధంగా నడిపిస్తున్నారని షర్మిల ఆరోపించారు. జగన్‌కు నిజంగా ధైర్యం ఉంటే, వైసీపీ ఎంపీల మద్దతును వెంటనే ప్రకటించాలని ఆమె స్పష్టం చేశారు.

# సిట్ కు డ్రగ్స్ కేసు

**హైదరాబాద్,మార్చి 17 ఆంధ్ర ప్రగతి :**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబాయ్ లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు? ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు? వారికి మీకు ఉన్నా లింకులు, దుబాయ్ లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది. మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌పై ఆదివారం పోలీసులు అకస్మికంగా దాడి చేశారు. ఈ సమయంలో న్యూఢిల్లీకి చెందిన నమిత్ శర్మ.. కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. వారిని చుట్టిముట్టారు. ఈ సందర్భంగా 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. వారిలో పలువురికి పాజిటివ్ వచ్చింది. వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సైతం ఉన్నారు. ఆయనకు కూడా డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది. అలాగే పైలట్ రోహిత్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది. ఈ నేపథ్యంలో వీరిద్దరికి వారి వారి పార్టీల నుంచి నోటీసులు అందాయి. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలంటూ వారికి ఆయా పార్టీలు స్పష్టం చేశాయి. అప్పటి వరకు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్నాయి.

### దత్తత తీసుకున్నా..

## 3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

**మొదటిపేజీ తరువాయి**

పొందడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతృత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్-2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. దత్తత తీసుకున్న పిల్లల వయసుతో సంబంధం లేకుండా తల్లులకు 12 వారాల మాతృత్వ సెలవులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది.

# కాబూల్ ఆసుపత్రిపై పాక్ దాడి..

**మొదటిపేజీ తరువాయి**

ఇది సైనిక చర్య ముసుగులో జరిగిన మారణహోమం అని, పాకిస్థాన్ చర్య క్షమించరానిదని మండిపడింది.

తాలిబన్ ప్రభుత్వ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి 9 గంటల సమయంలో కాబూల్‌లోని 2,000 పడకల సామర్థ్యం గల 'ఉమిద్ అడిక్షన్ ట్రీట్‌మెంట్ హాస్పిటల్'పై పాక్ వైమానిక దాడులు జరిపింది. ఈ ఘటనలో 400 మందికి పైగా మరణించగా, మరో 250 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (వీజూా) తీవ్రంగా స్పందించింది. "ఇది పిరికిపంద చర్య, క్షమించరాని హింస. సైనిక లక్ష్యం కాని ఒక వైద్య సదుపాయంపై దాడి చేసి ఇంత మంది పౌరుల ప్రాణాలను తీయడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సమర్థించలేం. పాకిస్థాన్ ఇప్పుడు ఒక మారణకాండకు సైనిక చర్య అని పేరు పెట్టే ప్రయత్నం చేస్తోంది" అని తన ప్రకటనలో



పేర్కొంది. పాక్ చేపట్టిన ఈ దుశ్చర్య ఆఫ్ఘనిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దారుణమైన దాడి అని, ఇది ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ప్రత్యక్ష ముప్పు అని భారత్ స్పష్టం చేసింది. తన అంతర్గత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సరిహద్దుల ఆవల హింసకు పాల్పడటం పాకిస్థాన్‌కు అలవాటుగా మారిందని, దాని బాధ్యతారహిత ప్రవర్తనకు ఇది నిదర్శనమని విమర్శించింది.

ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు శాంతి, కరుణకు ప్రతీకగా భావించే పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడికి పాల్పడటం మరింత హేయమైన చర్య అని భారత్ పేర్కొంది. "ఒక ఆసుపత్రిని, అక్కడి రోగులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఏ మతం, ఏ చట్టం, ఏ నైతికత సమర్థించదు" అని వ్యాఖ్యానించింది. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని అంతర్జాతీయ సమాజం జవాబుదారీ చేయాలని, ఆఫ్ఘన్ పౌరులపై పాక్ చేస్తున్న దాడులను తక్షణమే ఆపాలని భారత్ పిలుపునిచ్చింది.

ఈ విషాద సమయంలో ఆఫ్ఘనిస్థాన్ ప్రజలకు భారత్ సంఘీభావం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఆఫ్ఘనిస్థాన్ సార్వభౌమాధికారానికి, ప్రాదేశిక సమగ్రతకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపింది.

# దివ్యాంగులకు ఉగాది కానుక..

## ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం..

**అమరావతి,,మార్చి 17 ఆంధ్ర ప్రగతి :**

ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు రేపు (మంగళవారం) మంగళగిరిలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. గతేడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం ఇప్పుడు నెరవేరుస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరుకానున్నారు. ఈ పథకం ద్వారా 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. వారితో పాటు ప్రయాణించే సహాయకులకు టిక్కెట్‌లో 50 శాతం రాయితీ లభిస్తుంది. గతంలో పరిమిత వర్గాలకే వర్తించిన ఈ సౌకర్యాన్ని ఇప్పుడు 4 నుంచి 21 కేటగిరీల దివ్యాంగులకు విస్తరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 11.16 లక్షల మంది దివ్యాంగులు, వారి సహాయకులతో కలిపి మొత్తం 12.76 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లను ఆర్టీసీకి చెల్లించనుంది. మహిళల కోసం ఉద్దేశించిన 'స్త్రీ శక్తి' బస్సుల్లో కూడా దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. మంగళగిరిలో పథకాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, మాధవ్ తదితరులు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణిస్తారు. ప్రయాణం ముగిశాక ముఖ్యమంత్రి వారి కోసం ప్రత్యేకంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేయనున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ స్థానిక ఎమ్మెల్యేలు 'దివ్యాంగ శక్తి' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. వారు కూడా దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, అనంతరం వారితో కలిసి భోజనం చేస్తారు. ఇప్పటికే ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం విజయవంతంగా కొనసాగుతోందని, ఈ పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేశారని ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం కోసం రూ. 1,826 కోట్లకు పైగా ఖర్చును భరిస్తున్నట్లు పేర్కొంది. ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' ద్వారా మరో కీలక వర్గానికి భరోసా కల్పిస్తోంది.

# ఆందోళనవద్దు

**మొదటిపేజీ తరువాయి**

ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పిజి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులూ లేవన్నారు. ఇకెవైసి, ఓటీపీల సాయంతో గ్యాస్ సిలెండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు. గ్యాస్ కంపెనీలు స్వల్ప కాలికంగా ఉత్పత్తి పెంచటంతో పాటు పంపిణీ మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గ్యాస్ సిలెండర్ల డెలివరీ సమయాన్ని 1.5 రోజులకు కుదించాలని అన్నారు. ఆసుపత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు ఎలాంటి కొరతా లేకుండా చర్యలు చేపట్టాలని సూ చించారు. అలాగే ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపైనా అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసే అంశంపై దృష్టి పెట్టాలని సూచించారు. కంప్రెస్డ్ నేచరల్ గ్యాస్, పైప్డ్ నేచరల్ గ్యాస్ వినియోగాన్ని గరిష్టంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. పైప్డ్ గ్యాస్ సరఫరాకు సంబంధించి తక్షణం చేయగలమన్న అంశంపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌తో ఏజీ అండ్ పీ, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్, జీజీపీఎల్, ఐఓసీఎల్, మేఘా గ్యాస్ లు సహజ వాయువును సరఫరా చేస్తున్నాయని వివరించారు. 198 సీఎన్‌జి స్టేషన్ల ద్వారా ఈ సరఫరా జరుగుతోందని తెలిపారు. 1.68 లక్షల డొమెస్టిక్ కనెక్షన్లు ఇచ్చేలా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు. దీనిపై స్పందించిన ఆ నెట్‌వర్క్‌లను మరింత విస్తతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

### త్వరలో ఎపి వన్ యాప్

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులను సెన్సిటైజ్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సిటిజన్ సేఫ్టీ అవేర్‌నెస్‌లో వారికి సంక్షిప్త సమాచారాన్ని పంపించాలని అన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు లింక్‌ను



యాప్ ద్వారా లేదా వాట్సప్ గవర్నెన్సు ద్వారా వినియోగదారులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దీనికి సంబంధించి రూపొందిస్తున్న ఏపీ వన్ యాప్‌ను త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్, ఐఅండ్ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, పంచాయితీరాజ్, పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులు శశిభూషణ్ కుమార్, సురేశ్ కుమార్, దేవాదాయశాఖ కార్యదర్శి హరి జవహర్ లాల్, వివిధ పెట్రోలియం కంపెనీలు, గెయిల్, ఓఎన్జీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయన్నారు. ఇప్పుడు వేగాన్ని మరింత పెంచాల్సిన అవసరముందని చెప్పారు. ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలని మంత్రి సూచించారు. నూతన పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ మన ప్రధాన లక్ష్యం కావాలని దిశానిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులతో ఆరా

మధ్యాహ్న భోజనం నాణ్యత బాగోలేదన్న ఆరోపణల నేపథ్యంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రంగంలోకి దిగారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు.

మంగళవారం నాడు మైలవరంలోని తారకరామా నగర్ మండల పరిషత్ పాఠశాలకు లోకేశ్ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా వెళ్లారు. "భోజనం ఎలా ఉంది? రోజూ ఇలాగే ఉంటుందా లేక ఈ ఒక్కరోజే బాగుందా?" అని విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ అడిగారు. భోజనం బాగుందని విద్యార్థులు చెప్పడంతో, వారితోపాటే కూర్చుని మంత్రి భోజనం చేశారు.

ఇటీవల ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై అప్పుడే స్పందించిన మంత్రి.. బాధ్యులైన హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేయడంతో పాటు, వంట ఏజెన్సీని కూడా తొలగించారు. భవిష్యత్తులో విద్యార్థుల భోజనం విషయంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.



పాఠశాల స్థితిగతులపై ఎంఈవో, హెడ్‌మాస్టర్‌తో సమీక్ష నిర్వహించారు. అనంతరం, నారా లోకేశ్ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. మంత్రి పర్యటన గురించి స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సహా ఉన్నతాధికారులకు కూడా సమాచారం లేకపోవడంతో, విషయం తెలిసి వారంతా హుటాహుటిన పాఠశాలకు చేరుకున్నారు.

# డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం...

**మార్చి 17 ఆంధ్ర ప్రగతి :**

తెలంగాణ శాసనమండలి వేదికగా డ్రగ్స్ వ్యవహారంపై ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో గంజాయి, కొకైన్ విచ్చలవిడిగా దొరకడానికి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బిస్కెట్లు, చాక్లెట్ల మాదిరి డ్రగ్స్ లభిస్తున్నాయని, కొందరు నాయకులు స్వయంగా డ్రగ్స్ వ్యాపారం చేయడం సిగ్గుచేటని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. డ్రగ్ టెస్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని... మరి ప్రతిపక్ష నేత కేసీఆర్, కేటీఆర్ ముందుకు వస్తారా? అని ఆయన ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. "మీరు అంగీకరిస్తే రేపే ముహూర్తం పెడదాం, ముఖ్యమంత్రిని ఒప్పించే బాధ్యత నాది" అని సవాల్ చేశారు. ప్రజాప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ తరపున బీ-ఫామ్స్ అందుకున్న వారందరినీ తాము టెస్టులకు తీసుకువస్తామని, అదే ధైర్యం ఉంటే బీఆర్ఎస్ కూడా వారి సభ్యులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్నిస్తూ, డ్రగ్స్ మాటెత్తగానే బీఆర్ఎస్ నాయకుల పేర్లే ఎందుకు బయటకు వస్తున్నాయని నిలదీశారు. పదేళ్లలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరిగిందని పేర్కొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం18 మార్చి 2026

## కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున ఆధ్వర్యంలో..

# మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు..!



### -1000 కుటుంబాలకు బిర్యానీ బాక్స్ లు పంపిణీ.

### -అయిదేళ్లుగా కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 17:**

నంద్యాల పట్టణం 1 వ వార్డ్ కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున ప్రజాసేవ చేస్తూ,కుల మతాలకు అతీతంగా పవిత్ర రంజాన్ మాసంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషతగ్గ విషయం అని నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్య దర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్ పేర్కొన్నారు.పట్టణంలోని 1 వార్డు కు సంబంధించిన పఠాన్ పేటలో కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కు ఎన్.ఎం.డి.ఫిరోజ్,మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ కౌన్సిలర్ గా ప్రజలకు సేవలు అందిస్తూ,పిలిచిన వెంటనే ప్రజల సమస్యలు తీరుస్తూ మంచి పేరు కౌన్సిలర్ నాగార్జున తెచ్చు కొన్నారని అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషతగ్గ విషయం







అన్నారు.అనంతరం పటాన్ పేటలో నివసిస్తున్న వెయ్యి మైనార్టీ కుటుంబాలకు ఇంటింటికి తిరిగి బిర్యానీ బాక్స్ లు ఆయన చేతుల మీదుగా అందించారన్నారు.ఈ సందర్భంగా పిచ్చుక నాగార్జున మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చిన్న కార్యకర్తగా ఉన్న నాకు మంత్రి ఎన్.ఏం.డి.ఫరూక్ ఈ వార్డులో సేతు ఇచ్చారని,ఆయన కుమారులు ఫిరోజ్,ఫయాజ్ ల సహకారంతో గెలుపొందనన్నారు.రాజకీయాల్లోకి కొత్తగా వచ్చినా వార్డ్ ప్రజల సహాయ సహకారాలతో నా పై నమ్మకంతో గెలిపించారన్నారు.వార్డులో ప్రజలకు ఏ ఇబ్బందులు వచ్చినా అండగా ఉండి పనులు చేస్తున్నానన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా గత అయిదు ఏళ్లుగా మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు తో పాటు నా శక్తి మేర బిర్యానీ బాక్స్ లు అందిస్తున్నామని అన్నారు.రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు దాన ధర్మాలు చేస్తే పుణ్యం లభిస్తుందని అన్నారు.ప్రజలు ప్రతి ఒక్కరు ప్రతి పండుగల్లో వారికి చేతనైన సహాయం పేద ప్రజలకు ఇచ్చి ఆదుకోవాలన్నారు.ప్రతి ఏటా మనం చేసే వ్యాపారాల్లో,ఉద్యోగాల్లో ఎంతో కొంత దాచుకొని పండుగల సమయంలో పేదలకు సహాయం చేస్తే



మనకు ఆ దేవుడి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ సోదరులు,టీడీపీ నాయకులు,కార్య కర్తలు పాల్గొన్నారు.






# ధాతృత్వమే పరమావధిగా..

## మానవసేవయే మాధవ సేవగా..ముందుకెళ్తున్నారు గోళ్ళ రాజేష్..!

### గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో ప్రజలకు 1000 మందికి ఉగాది,రంజాన్ పండుగ సరుకులు కిట్ల పంపిణీ.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 17:**

నంద్యాల పట్టణంలోని ప్రజలకు గోళ్ళ రాజేష్ తన ధాతృత్వం చాటుకుంటున్నారు. మానవసేవయే మాధవ సేవగా ముందుకెళ్తున్నారు నంద్యాల వాసి ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్.

నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ వ్యాపార నిమిత్తం స్థానికంగా అందుబాటులో లేనప్పటికీ కూడా నంద్యాల నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమ , అభిమానాలతో గడిచిన నాలుగు నెలల పైగా కుల, మతాలకతీతంగా పేదల పెద్దన్నగా తనకు ఆర్థికంగా లక్షల రూపాయల ఖర్చు అవుతున్నప్పటికి ఎన్నో రకాలుగా తన వంతు సహాయ, సహకారాలు, ఆర్థిక సహకారాలు అందిస్తూ ముందుకెళుతున్నారు గోళ్ళ రాజేష్, అందులో భాగంగా ఈరోజు హిందూ సోదర,సోదరీమణులకు ఉగాది పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖ, సంతోషాలతో ఆనందాలతో కుటుంబ సభ్యులతో




పండుగలు నిర్వహించుకోవాలని సదుద్దేశంతో ఈరోజు 1000 మంది కుటుంబాలకు పైగా ఉగాది పండుగ సరుకులు, రంజాన్ పండుగ సరుకుల కిట్ల పంపిణీ గోళ్ళ రాజేష్ కార్యనిర్వాహకులు సీనియర్ రిపోర్టర్ నూర్ భాషా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ కార్య నిర్వాహకులు సీనియర్ రిపోర్టర్ నూర్ బాషా మాట్లాడుతూ పేదవారికి ఆత్మీయుడుగా ఇప్పటికే గోళ్ళ రాజేష్ నంద్యాల నియోజకవర్గంలో ఎన్నో రకాలుగా వివిధ రూపాలలో వేలాదిమందికి సహాయ, సహకారాలు ఆర్థిక సహకారాలతో పాటు పేదలందరికీ తోడబుట్టినవాడుగా గోళ్ళ రాజేష్ తన వంతు సహకారాలు అందిస్తూ ఉన్నారు. తనకు ఆర్థికంగా ఎంత భారం ఉన్నప్పటికీ కూడా వాటిని లెక్కచేయకుండా కేవలం పేదలకు సాయం చేయాలంటే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు గోళ్ళ రాజేష్ అని తెలిపారు. భవిష్యత్తులో గోళ్ళ రాజేష్ నంద్యాల నియోజకవర్గ ప్రజలకు ఇంకా ఎన్నో మెరుగైన సేవాసహాయ,సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని నియోజవర్గ ప్రజలందరూ కూడా గోళ్ళ రాజేష్ ను భగవంతుడు ఎల్లప్పుడూ చల్లగా చూసి ఆశీర్వదించాలని ఎందుకంటే ఇలాంటి సేవ తత్పరత ఉన్నటువంటి వారిని భగవంతుడు చల్లగా చూస్తే ఇలాంటి వారు భవిష్యత్తులో ప్రజలకు ఇంకా ఎన్నో సేవాసహాయ,సహకారాలు అందించేందుకు ముందుంటారని నంద్యాల నియోజకవర్గ ప్రజలందరూ కూడా గోళ్ళ రాజేష్ ని అతని మంచి మనసును ఆశీర్వదించి భగవంతున్ని ప్రార్థించాలని వారు తెలిపారు.

## రైతుల సమస్యలు పరిష్కారం కోసం చర్యలు:ఏవో

**ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 17:**



రైతుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం నందిపల్లె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నేతలు గడప గడపకు తిరిగి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు.అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ల ద్వారా రైతులకు మూడు విడుతలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందించడం జరిగిందని వివరించారు.రైతుల శ్రేయస్సు కొరకు రాష్ట్ర ప్రభుత్వం 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతుకు సంబంధించి సూత్రాలను రూపొందించారని తెలిపారు.ఏవో నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..మండలంలో పంటల అభివృద్ధి కోసం చేపట్టిన చర్యల గురించి వివరించారు. రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు, బ్యాంకు రుణాలపై కూడా అవగాహన కల్పించి, రైతుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏపీ ఏఐఎంఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.ఈ యాప్ ద్వారా రైతులకు పంట నమోదు, మార్కెట్ ధరలు, పంట నష్టాల, బీమా వివరాలు తెలుసుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివశంకర్ చౌదరి, మండల క్లస్టర్ ఇంచార్జ్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, మండల యూనిటీ ఇన్చార్జి భాష్యం రాముడు గౌడ్, మండల బిజెపి అధ్యక్షులు కిరణ్ కుమార్, నాయకులు మహేశ్వర రెడ్డి, చెన్నయ్య , రైతులు పాల్గొన్నారు.

## మహానంది మండలంలో ఎస్ఐ విస్తృత తనిఖీలు.

**ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 17:**




మహానంది మండలంలో ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి విస్తృత వాహనాల తనిఖీలు చేపట్టారు. మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని నంద్యాల –గిద్దలూరు రహదారి బోయలకుంట్ల ఆర్చి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సరైన ధృపత్రాలు, హెల్మెట్ లేని పరువురికి జరిమానాలు విధించారు. ఎస్సై మాట్లాడుతూ..మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఈ తనిఖీల్లో మహానంది పోలీస్ సిబ్బంది శేఖర్,బాల ఉసేని, రాజు, మురళి,తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీల చైర్మన్ లకు చెక్ పవర్ పునరుద్ధరించాలి.

..మంత్రి లోకేష్ కు విన్నవించిన చైర్మన్లు -రాష్ట్ర వ్యవసాయ కమిటీ చైర్మన్ ల సంఘం అధ్యక్షులు గుంటుపల్లి హరిబాబు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 17:** రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ లకు చెక్ పవర్ ను పునరుద్ధరించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు వ్యవసాయ కమిటీల చైర్మన్లు విన్నవించారు. మంగళవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేష్ ను రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ ల సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి నారా లోకేష్ కు వివరించారు. కమిటీల బలోపేతానికి, క్షేత్రస్థాయిలో మరిన్ని సేవలలో భాగస్వామ్యం కల్పించాలని కోరుతూ.. ప్రభుత్వ నియమ బంధనలలో మార్పులు చేయాల్సిన పరిస్థితులను సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు మంత్రికి వివరించారు. కమిటీల ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తుల పై పన్నుల వసూలు, గౌరవ వేతనాలు, డొంకరోడ్ల, నిర్మాణాలకు నిధులు మంజూరు,మార్కెట్ కమిటీ నిధుల నుండి సీఎంఎఫ్ 25 శాతం,20 శాతం పెన్షన్ కాంట్రిబ్యూషన్ పై నియంత్రణ తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా రైతు శ్రేయస్సు లక్ష్యం గా మార్కెట్ కమిటీ లు అభివృద్ధి చేసేలా మార్కెట్ కమిటీల చైర్మన్ ల కు చెక్ పవర్ పునరుద్ధరణ చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ల పరిధిలో లింకు (పుంత) రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు.మార్కెట్ కమిటీ చైర్మల కాల పరిమితి 3 సంవత్సరాలు ఉండేలా నిబంధనలు సవరించాలని మంత్రి లోకేష్ కు వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లకు హోదాలో అలవెన్సులు తేడా లేకుండా ఒకేలా ఉండేలా తెలంగాణా ప్రభుత్వం జి.ఓ యం.యస్. నెం. 28, ది. 26-02-2018 తరహాలోనే ఏపీలో కూడా అమలు జరిగేలా చూడాలని అన్నారు.రైతు బజార్ల పర్యవేక్షణ మార్కెట్ యార్డు చైర్మన్ ల కు ఉండేలా చేయాలన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ లకు జిల్లా స్థాయితోపాటు, నియోజకవర్గ పరిధిలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ వర్తించేలా చేయాలని మంత్రి నారా లోకేష్ దృష్టికి మార్కెట్ కమిటీల చైర్మన్ ల సంఘం ప్రతినిధులు తీసుకువెళ్లారు.ఈ విషయం పై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నట్లు మార్కెట్ కమిటీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ల సంఘం ప్రధాన కార్యదర్శి కొండ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అమర్నాథ్ యాదవ్, ఏరువా శ్రీనివాసులు, బర్రా వాసు, కదిలండీ రామచంద్ర రాజు, కిరణ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవానికి తాటికొండ బుగ్గరాముడు కు ఆహ్వానం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 17:** నంద్యాల టౌన్ 38వ వార్డు నందమూరి నగర్ నందు ఉన్న కోదండ రామాలయం నందు శ్రీ రామనవమి పండుగ సందర్భంగా నిర్వహించే శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవానికి వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడుని ఆలయ కమిటీ సభ్యులు గౌరవంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ.. ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా తనవంతగా ఆరోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి 5016/-వేలా రూపాయలు విరాళం కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు మరియు నందమూరి నగర్ కోదండ రామాలయం కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నంద్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో.. రైతన్న మీకోసం కార్యక్రమం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మార్చి 17:** నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో మంగళవారం నాడు జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల నున్న వెంకటేశ్వర్లు పాల్గొని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి మన ముఖ్యమంత్రి పంచ సూత్రాలను పాటించాలని తెలిపారు. భూమి ఆరోగ్యం కాపాడుటకు రాబోయే ఖరీఫ్ కాలంలో తొలకరి వర్షాలు కురిసిన వెంటనే పచ్చి రొట్ట పేర్లను వేసుకోవాలని, దీని ద్వారా భూమిలో సేంద్రీయ పదార్థాలు పెరిగి సూక్ష్మ జీవులు వృద్ధి చెంది మొక్కకు అవసరమైన అన్ని పోషకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న రైతు అప్, డ్రోన్ ఆప్, రైతు విశిష్ట సంఖ్య గురించి అవగాహన కల్పించడం జరిగినది. తర్వాత గ్రామంలోని పలు రైతుల ఇంటికి వెళ్లి గౌరవ ముఖ్యమంత్రి సందేశం కలిగిన కరపత్రాలను అందజేసి, అందులోని సారాంశాన్ని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్, రైతు సేవా కేంద్రం సిబ్బంది సురేష్, గ్రామ సర్పంచ్ నారాయణ, మరియు గ్రామ రైతులు పాల్గొనటం జరిగినది.

# రంజాన్ మాసంలో సేవా దృక్పథం..

## వందలాది మందికి రంజాన్ తోఫా పంపిణీ.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 17:** వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, సమాజంలో ఉన్న ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ ను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం నేడు నంద్యాల పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శిల్పా చారిటీస్ ఛైర్పర్సన్ నాగిని రవి సింగరెడ్డి చేతుల మీదుగా 3 వేల మందికి రంజాన్ తోఫా కిట్లను, అలాగే మహిళకు చీరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా శిల్పా చారిటీస్ ఛైర్పర్సన్ నాగిని రవి సింగరెడ్డి మాట్లాడుతూ..అనేక సంవత్సరాల నుండి నిరంతరాయంగా రంజాన్ మాసంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని శిల్పా సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇలాగే దాల్మిల్ అమీర్ బాషా నిరంతరాయంగా రంజాన్ మాసంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. దాల్మిల్ అమీర్ బాషా ను అనేక మంది స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, మరిన్ని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

దాల్మిల్ అమీర్ బాషా మాట్లాడుతూ..ప్రతి ఏడాది రంజాన్ మాసంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, వారి ముఖాల్లో చిరునవ్వు చూడటమే తన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

# నిర్మాణంలో ఉన్న మసీద్ - ఎ - షెహనాజ్ పనులను పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 17:** నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న "మసీద్ - ఎ - షెహనాజ్" ను నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మసీదు నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి, పనుల పురోగతి గురించి కమిటీ సభ్యులను మరియు నిర్మాణ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మా అమ్మగారి పేరు మీద మసీదును నిర్మించడం చాలా సంతోషంగా ఉందని, మసీదు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. మసీదు అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఫిరోజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి నాయకులు హుస్సేన్ , మనోజ్ , మాజీ ఎంపీటీసీ హుస్సేనయ్య, వెంకటయ్య, రహీమ్, మాలి, చంద్ర, అక్బర్, సైలాబ్ మరియు మసీదు కమిటీ సభ్యులు, స్థానిక టీడీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా ఇఫ్తార్ విందు.!

## - పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 17:** నంద్యాల జుమ్మ మసీదులో ఇఫ్తార్ విందు.. ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసిన మాజీ ఎమ్మెల్యేశిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి. నంద్యాల పట్టణంలో రంజాన్ వేడుకలు అంబరాన్నంటుతున్నాయి. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక జుమ్మ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

నంద్యాల పట్టణంలోని చారిత్రాత్మక జుమ్మ మసీదులో ముస్లిం పెద్దలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మసీదుకు చేరుకున్న ఆయనకు ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి పంక్తిలో కూర్చుని ఇఫ్తార్ విందు స్వీకరించారు. అనంతరం దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ వారితో కలిసి నమాజ్ ఆచరించారు. పవిత్ర మాసంలో సేవా దృక్పథాన్ని చాటుకుంటూ.. ముస్లిం బాలికల మదరసా అభివృద్ధికి రవిచంద్రకిషోర్ రెడ్డి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన చేసిన ఈ సాయం పట్ల మదరసా నిర్వాహకులు, ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు."రంజాన్ మాసం అంటేనే ప్రేమ, సహనం, మరియు దానధర్మాలకు ప్రతీక. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఈ పవిత్ర మాసం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, మన నంద్యాలలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి. కోరుకుంటున్నారు.

# "కూటమి అంటేనే కల్తీ" అంటూ నేతల ధ్వజం..!



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 17:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ నేతల తీరుపై వైఎస్సార్సీపీ నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పట్టణంలోని బొమ్మల సత్రం వద్ద ఉన్న డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, కూటమి నేతల "అరాచకాలను" ఎండగడుతూ భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు చైర్మన్ బి.ఆర్.కె. నాయుడు తన పదవికి కలంకం తెచ్చారని వైసీపీ నేతలు మండిపడ్డారు. పవిత్రమైన పదవిలో ఉంటూ ఆయనకు సంబంధించిన "రాసలీలల" వీడియోలు బహిర్గతం కావడం సిగ్గుచేటని విమర్శించారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ డ్రగ్స్ కేసులో ఉన్నారని, ఇటువంటి వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, టీటీడీ చైర్మన్ వ్యవహారంపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా, ప్రశ్నించిన వారిపై దాడులు, వేధింపులకు దిగుతున్నారని ఆరోపించారు. "కూటమి అంటేనే కల్తీ.. లడ్డూ కల్తీ అని నిరూపించలేకపోయారు కానీ, వీరి పాలనలో నైతికత మాత్రం పూర్తిగా కల్తీ అయిపోయింది." వైసీపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. వివాదాస్పద వీడియోల నేపథ్యంలో టీటీడీ చైర్మన్ బి.ఆర్.కె. నాయుడిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ కేసు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏలూరు ఎంపీపై ప్రభుత్వం విచారణ జరిపించాలని, రాజకీయ వేధింపులు, దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, క్రిష్టియన్ సెల్ అధ్యక్షుడు కారురవికుమార్,సాయిరాం రెడ్డి, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్లు సుబ్బరాయుడు, నంద్యాల అసెంబ్లీ క్రిష్టియన్ సెల్ అధ్యక్షుడు మనోజ్ కుమార్, వైసీపీ నాయకులు ఎర్రన్న, బాస్కర్ రెడ్డి, మాలెపాటి ఆంజనేయులు, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను చెల్లింపుదారులకు శుభవార్త

## వడ్డీలో 50శాతం రాయితీ కల్పించిన ఏపి ప్రభుత్వం

**అమరావతి, మార్చి 17 ఆంధ్ర ప్రగతి :** మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. ఆస్తి పన్ను బకాయిలు పెరిగిపోయిన నేపథ్యంలో బకాయిల వసూలు కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పేరుకుపోయిన ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీలో 50 శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జీవో నెంబర్ 58ని విడుదల చేశారు. దీని ప్రకారం ఈ నెల 31 తేదీలోగా బకాయిలు పూర్తిగా చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీ లభిస్తుంది. ఇప్పటికే వడ్డీతో కలిపి పన్ను చెల్లించిన వారికి తదుపరి బిల్లులో ఆ మినహాయింపు మొత్తాన్ని సర్దుబాటు చేసి ఇస్తామని జీవోలో స్పష్టంగా పేర్కొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 17:**
నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో గత 4 రోజుల కిందట మంత్రి ఫరూక్ గారు ఇచ్చిన తర్వాత మిగిలిన 24 చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 23 వ సారి 33 లక్షల 57 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు . నంద్యాల టౌన్ , నంద్యాల మండలం మరియు గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ లతో పాటు ఫిరోజ్ , ఫయాజ్ లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , వంటలగల భాస్కర్ రెడ్డి, ఎం కృష్ణాపురం బాలిశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, యాలూరు వెంకట్ రెడ్డి, గోస్పాడు విశ్వనాథరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృపాకర్, సుంకన్న , నెహ్రు నగర్ వేమారెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్ కామిని మల్లికార్జున , 19 టీడీపీ ఇంచార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన తహసిల్దార్.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల మార్చి 17:** మండల కేంద్రంలోని హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ ని తహసిల్దార్ ఐ విజయశ్రీ మంగళవారం తనిఖీ చేశారు. వంట గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ప్రస్తుతం ఎలాంటి కొరత లేదని ప్రజలు ఎటువంటి ఆపోహాలను నమ్మవద్దని తెలియజేశారు. స్థానిక ఏజెన్సీలో స్టాకు వివరాలు వంట గ్యాస్ వినియోగదారుల బుకింగ్ వివరాలు డోర్ టు డోర్ డెలివరీ చేసిన వివరాలను తహసిల్దార్ క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గ్యాస్ సిలిండర్ల వినియోగదారులు అపోహాలను నమ్ముతూ ముందస్తుగానే బుకింగ్ చేసుకుంటూ ఆందోళన చెందుతున్నారని హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ డీలర్ కృష్ణమూర్తి తాసిల్దార్ కు వివరించారు. సాధ్యమైనంత వరకు హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ శిరివెళ్ల నుండి వినియోగదారులకు సకాలంలో అందిస్తామని ఇటీవల బుకింగ్ చేసుకునే వారి సంఖ్య అమాంతం పెరిగిందని కృష్ణమూర్తి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లు సంక్షేమ వసతి గృహాలు తదితర సంస్థలకు వంట గ్యాస్ కొరత లేకుండా అవసరమైన గ్యాస్ సిలిండర్లను అందించాలని తాసిల్దార్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ ను ఆదేశించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సి రాఘవేంద్ర కుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.



**ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 17:** మంగళవారం నాడు అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి, ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ముఖ్యంగా, పంటలు చేతికి వచ్చే ఈ కీలక సమయంలో కేసీ కెనాల్ చివరి ఆయకట్టు రైతులకు సాగునీటి ఇబ్బంది కలగకుండా, ఈ నెలాఖరు వరకు నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి గని కోరడం జరిగింది. అలాగే, రానున్న వేసవి దృష్ట్యా నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేయాలని విన్నవించాను. నా అభ్యర్థనలపై సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు. ఆళ్లగడ్డ ప్రజల సంక్షేమం మరియు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం మా ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుంది.

## శ్రీశైలం నీటిని సంరక్షించి రాయలసీమ
# సాగు, త్రాగునీటి హక్కులను కాపాడాలి.

**..కేసి కెనాల్ ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి.**

**- జిల్లా కలెక్టర్ కి బొజ్జా దశరథరామిరెడ్డి వినతి**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 17:**
శ్రీశైలం ప్రాజెక్టు జల నిర్వహణపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి సవివరమైన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర రెడ్డి, కార్యవర్గ సభ్యులు నిట్టూరు సుధాకర్ రావుతో కలిసి మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో సమావేశమై రాయలసీమ హక్కులకు సంబంధించిన పలు జీ.ఓలు మరియు కీలక అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కేసీ కెనాల్‌కు సంబంధించి అమల్లో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు, బచావత్ ట్రిబ్యునల్ నిబంధనలు మరియు రాష్ట్ర విభజన చట్టంలోని విధానాలను వివరిస్తూ వాటిని పరిగణలోకి తీసుకుని నీటి విడుదలపై తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. సాగునీటి సలహా మండలి సమావేశానికి ముందుగానే రైతులు విస్తృతంగా రబి పంటలు సాగు చేసిన నేపథ్యంలో, కేసీ కెనాల్ ఆయకట్టుకు ముచ్చుమర్రి మరియు మల్యాల ఎత్తిపోతల పథకాల ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను రక్షించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కుందూ నది పరివాహక ప్రాంతంలో నంద్యాల వరకు త్రాగునీటి అవసరాల కోసం అలగనూరు కాలువ ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు.
ఈ సంవత్సరం శ్రీశైలం రిజర్వాయర్‌కు సమృద్ధిగా నీటి ప్రవాహం వచ్చిన నేపథ్యంలో, ప్రాజెక్టు నిబంధనల ప్రకారం 854 అడుగుల కనీస నీటి మట్టం కంటే దిగువకు నీటిని విడుదల చేయకుండా, విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలిపివేసి నీటిని నిల్వ ఉంచాలని కోరారు. రాబోయే సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశమున్నందున ముందస్తు జాగ్రత్తగా నీటిని సంరక్షించడం అత్యవసరమని తెలిపారు. త్రాగునీరు మరియు సాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు రాయలసీమ ప్రాంత నీటి హక్కులను కాపాడుతూ భవిష్యత్తులో నీటి సంక్షోభం తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, కేసీ కెనాల్‌కు మరో తడవ నీటి విడుదల చేపడతామని ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి హామీ ఇచ్చారు.

# జాతీయస్థాయి దివ్యాంగ క్రీడాకారుడు గౌతమ్ ను సత్కరించిన ఐఎంఏ రాష్ట్ర నాయకులు.

**ఆర్థిక సహకారం అందజేసిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు.**

**నంద్యాల వైద్యుల దివ్యాంగుల సేవలు దేశంలోనే ఆదర్శప్రాయం: ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు.**

**దివ్యాంగ క్రీడాకారులకు సహకారం అందజేసి ప్రోత్సహిస్తాం: నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 17:**
ఈనెల 18వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో జరగనున్న 24వ జాతీయ పారా ( దివ్యాంగ) అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో షాట్ పుట్ విభాగంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో విజేతగా నిలిచి రాష్ట్రం తరఫున పాల్గొనేందుకు ఎంపికైన నంద్యాల జిల్లా దివ్యాంగ క్రీడాకారుడు గౌతమ్ ను ఐఎంఏ రాష్ట్ర నాయకులు ఘనంగా సత్కరించారు. నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మధుమణి సమావేశ భవనంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు, రాష్ట్ర ఐఎంఏ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి.ఎస్. శర్మ, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐఎంఏ ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ సునీల్ కుమార్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణిధర్ లు గౌతమ్ ను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు గౌతమ్ కు రెండు వేల రూపాయల నగదు సహకారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలరాజు మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని రంగాలలో ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. నంద్యాల వైద్యులు దివ్యాంగులకు అందిస్తున్న సేవలు దేశంలోనే ఆదర్శప్రాయం అని కొనియాడారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గౌతమ్ జాతీయస్థాయిలో కూడా విజేతగా నిలిచి రాష్ట్రానికి నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దివ్యాంగులలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# కాటసాని రామభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.





**ఆంధ్ర ప్రగతి కల్లూరు మార్చి 17:**
తిరుపతిలో వైఎస్సార్ సీపీ నాయకుల దాడి అక్రమ అరెస్టును ఖండిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు.
పాణ్యం నియోజకవర్గం : కల్లూరు అర్బన్ : 32వ వార్డు ఇందిరమ్మ కట్ట వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ఓ మహిళలతో కామక్రీడలు నిర్వహిస్తే దానిని తప్పని చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తే. కూటమి ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకోకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి మండిపడ్డారు.
చంద్రబాబు నాయుడు చేతకానితనంతోనే ఇప్పటికీ బీఆర్ నాయుడు పై చర్యలు తీసుకోవడం లేదన్నారు.
ఇలాంటి వ్యక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి సేవలకు అనర్హుడని ఆయన విమర్శించారు.
ఇదే కాకుండా కూటమి ప్రభుత్వం నేతలు డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు దొరికిపోయారని తెలిపారు.
వెంటనే టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామ భూపాల్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు, కల్లూరు అర్బన్ పరిధిలోని వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో దేవాలయాలకు భద్రత లేదు

**- ..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి.**





**ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు మార్చి 17 :** ఓర్వకల్లు మండలం శ్రీ భ్రమరాంబ బుగ్గ రామేశ్వర స్వామి (కాల్వబుగ్గ) ఆలయంలో చోరీ జరగడం పై ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయంలో దాదాపుగా 10కేజీల వెండి ఆభరణాలు దొంగలిస్తే అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. చోరీ పై పోలీసులు విచారణ చేపట్టి తక్షణమే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు... రాష్ట్రంలో ఒకవైపు డ్రక్స్ మరోవైపు ఆలయాల్లో అపచారాలు కొనసాగుతున్నాయని, తక్షణమే వీటిని ఆరికట్టాలని లేదంటే కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఓరకల్లు మండల నాయకులు కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మీది వేముల ప్రభాకర్ రెడ్డి, జడ్పీటీసీ రంగనాథ్ గౌడ్,ఎంపీపీ తిప్పన్న, సర్పంచులు వెంకటేశ్వర్లు, తిప్పాయపల్లె హరినాథ్ రెడ్డి,గంగాధర్ రెడ్డి, శీను నాయక్ నాయకులు హుసేనాపురం యువరాజు, రమణా రెడ్డి, మధు, శకునాల పుల్లారెడ్డి, మద్దిలేటి నాయక్, బాకర్సా, రసూల్ , రమేష్, భాస్కర్, అనిల్, ప్రభు, వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు దండు లక్ష్మీకాంత రెడ్డి,లక్ష్మీ రెడ్డి,ఎరుకల వెంకటేశ్వర్లు నాయకులు పందిపాడు శివ శంకర్ రెడ్డి,ఎద్దుల శివారెడ్డి,తిరుపాల్,కేశవ, బీమ శంకర్ రెడ్డి,పల్లె మధు మోహన్ రెడ్డి,సాయి,జగదీశ్వర రెడ్డి, నంద్యాల యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి ,నంద్యాల జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షులు రామలక్ష్మయ్య , చాంద్ భాష వైఎస్ఆర్టియుసి ప్రెసిడెంట్ నంద్యాల, సుమంత్ రెడ్డి నంద్యాల జిల్లా ట్రెజరీ, సద్దల చంద్రశేఖర్ రెడ్డి వైసీపీ నాయకుడు గగ్గటూరు, సంపంగి నాగేంద్ర స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.